




వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-నెల్లూరు

జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మెడికల్ హెల్త్ సబ్‌కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. ప్రతి నెల మొదటి ఆదివారం మెడికల్ క్యాంపులో నగరంలోని ప్రముఖ వైద్యులు పాల్గొని వైద్యసేవలందిస్తున్నారు. ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, గ్యాస్ ట్రబుల్ తదితర దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు పాల్గొని వైద్యసేవల ందుకున్నారు. ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి. రమణయ్య, జిల్లా అధ్యక్షులు బి.రాజేశ్వరరావు, పలువురు పిపిసి వైద్యులు పాల్గొని పరీక్షలు నిర్వహించారు.



వైద్యసేవలందిస్తున్న డాక్టర్ ఎంవి రమణయ్య



ముత్తుకూరులో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్

రాష్ట్రం ప్రమాదంలో ఉంది..!
పోరాటాలకు సిద్ధంకండి..



ముత్తుకూరులో జరిగిన బహిరంగ సభకు హాజరైన జనం

- ప్రజా రక్షణ భేరికి ఘన స్వాగతం..
- ముత్తుకూరులో భారీ బహిరంగ
- వాడవాడలా యాత్రకు జేజేలు

ప్రజా రక్షణ బేరి జిల్లాలో ప్రవేశించింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరిస్తూ, ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగుతోన్న యాత్ర ఆదివారం జిల్లాలోకి అడుగుపెట్టింది. సర్వేపల్లిలో జాతాకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. సర్వేపల్లి, ముత్తుకూరులో బాణా సంచకాల్చుతూ, పూలు కురిపిస్తూ, డప్పులు, కోలాటంతో సందడిచేశారు. నేడు నెల్లూరు, కోవూరు, కావలి, కందుకూరులో యాత్ర సాగనుంది.సిపిఎంమాజీ రాష్ట్ర కార్యదర్శి పి, మధు హాజరుకానున్నారు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా రక్షణ భేరి యాత్రకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆదివారం వెంకటాచలం మండలం, సర్వేపల్లిలోకి ప్రవేశించిన జాతకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం నేతలు కె అజయ్‌కుమార్, గోగుల శ్రీనివాసులు స్వాగతం పలికారు. ప్రజలు, సిపిఎం నాయకులు యాత్రకు ఎదురొచ్చి స్వాగతించారు. డప్పు వాయిద్యాలు, బాణా సంచా, పూల వర్షంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు జాన పద కళాకారులు కోలాట విన్యాసాలతో స్వాగతించారు. సిపిఎం సీనియర్ నాయకులు కీర్తిశేషులు టి.రాఘవయ్య స్థూపానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. తొలుత జరిగిన సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ మాట్లాడారు. ఎం.భాస్కరయ్య, రమాదేవి, కె ఉమామహేశ్వరావు మాట్లాడారు. ముత్తుకూరులో కార్మికులు, ప్రజలు సిపిఎం నాయకులు, కార్యకర్తలు ప్రచార జాతాకు ఎదురెళ్లి స్వాగతం పలికారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభ ముందు నెల్లూరు నగరానికి చెందిన జానపద కళాకారులు, ప్రజానాట్య మండలి కళాకారులు ముఖ్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. సిపిఎం ప్రచార జాతాను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నాయకులు ప్రజలకు వివరించారు. సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు, ఎం.భాస్కరయ్య, రమాదేవి, అనిల్, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్‌కుమార్, మూలి వెంగయ్య, నాయకులు అల్లాడిగోపాల్, పాల్గొన్నారు.

నేటి ప్రజా రక్షణ భేరి..!

సిపిఎం నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరి జాతా నేడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో సాగనుంది. ఉదయం 10 గంటలకు స్థానిక విఆర్‌సి సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తారు. సిపిఎం మాజీ రాష్ట్రకార్యదర్శి పి. మధు హాజరు కానున్నారు. 11 గంటలకు కోవూరు బజార్‌సెంటర్‌లో ర్యాలీ , సభ జరగనుంది. మధ్యాహ్నం కావలి, సాయంత్రం 5 గంటలకు కందుకూరులో బహిరంగ సభలు ఏర్పాటు చేశారు. ప్రజారక్షణ భేరి జాతాను విజయవంతం చేయడానికి పార్టీనేతలు, కార్యకర్తలు సన్నాహాలు చేస్తున్నారు.



సర్వేపల్లిలో ప్రజారక్షణ భేరి యాత్రకు డప్పులతో స్వాగతం పలుకుతున్న దృశ్యం



సర్వేపల్లిలో కోలాటం వేస్తున్న మహిళలు

మంత్రికి వ్యవసాయ సంక్షోభం కనబడటం లేదా..

ఎంఎ గఫూర్ - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తూ వ్యవసాయ కూలీలు ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారని, ఇది జిల్లా వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి కనిపించడం లేదా అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఏ గఫూర్ విమర్శించారు. ఆదివారం ముత్తుకూరు మండల కేంద్రంలో సిపిఎం ప్రజా రక్షణ భేరి భారీ బహిరంగ సభ జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి గడ్డం అంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గఫూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాటా ్లడుతూ మతోన్మాద బీజేపీని తరిమికొట్టి అసమా తలులేని అభివద్ధిని సాధిద్దామని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుండి భారత దేశాన్ని, లౌకిక రాజ్యగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ే ంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో" దేశ రక్షణ భేరి" ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలనలో దేశం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. బియ్యం, పాలు, నూనె, పప్పు దినుసులతో సహా అన్ని వస్తువుల పైన జీఎస్టీ పేరుతో ప్రజలపై బీజేపీ ప్రభుత్వం పెను భారం మోపిందని తెలిపారు.వంట గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలను ఇష్టారాజ్యంగా పెంచిందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలన్నిటిని ప్రయివేటీకరించి కార్పొరేట్ దిగ్గజాలు అంబానీ, ఆదానిలకు ధారాధత్తం చేసేందుకు నరేంద్ర మోడీ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. భారీ పరిశ్రమలకు పది లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసి, చిన్న మధ్యతరగతి పరిశ్రమలను దెబ్బతీశారని తెలిపారు. బ్యాంకుల్లో కోట్ల రూపాయలు కొల్లగొట్టిన కార్పొరేట్ దిగ్గజాలు నేడు భారత దేశాన్ని శాసిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధరల చట్టం చేస్తామని హామీ ఇచ్చి బీజేపీ ప్రభుత్వం దగా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదలకు జీవనో పాధి ని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపిం చారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. రైతులకు గిట్టుబాటు ధరల చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఐక్య ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు అందరినీ అలరించి ఆలోచింప చేశాయి. ప్రజా ప్రజా రక్షణ భేరి సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, రాష్ట్ర నాయకులు రమాదేవి, ఉమా మహేశ్వర్, ఎం.భాస్కరయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్ కుమార్, నాయకులు అల్లాడి గోపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎ గఫూర్

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు :విద్యుత్ బిల్లులు షాక్ కొడుతున్నాయని టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 19వ వార్డు బూడి దపాలెంలో పర్యటించారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజే యడం తోపాటు పాటు, టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను స్థానికులకు వివరించారు. వైసిపి ప్రభుత్వంలో పెంచిన పన్నులు, చార్జీలను అంకెల రూపంలో విడమర్చి చెప్పారు. ఈ సందర్భంగా మహిళలందరూ తమ ఆవేదనను నాగేశ్వరరావు తో పంచుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షుడు ఉన్నం కష్ణమోహన్, వార్డు నాయకులు సయ్యద్ సుల్తాన్,పిడికిటి రఘునాధరావు, షేక్ ఖాదర్, జానీ బాషా, షేక్ ఆరిఫ్, షేక్ హర్షద్, షేక్ ఆవిద్, గంటా శ్రీకాంత్, దండే ఏడుకొండలు ఉన్నారు.



ఉలవపాడు :మండలంలోని కరేడు పంచాయతీలోని అలగాయపాలెం ఎస్‌సి కాలనీ, పల్లెపాలెం ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు. స్థానిక సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

ఓటరు జాబితా పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు :ఓటర్ల జాబితా వెరిఫికేషన్ లో భాగంగా ఆదివారం పట్టణంలోని 140 బూత్ లోఓట్లు వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. బిఎల్‌ఒ అనుపర్తి ఎఫ్రాయిం తో పాటు బిఎల్‌ఎ రహీం పాల్గొన్నారు. ఓటర్ల వెరిఫికేషన్, కొత్తగా ఓటు నమోదు తదితర అంశాలు పరిశీలించారు.

8న 'జగనన్నకు చెబుదాం'..

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 8న కందుకూరులో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో జరుగుతుందని ఆయన తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు :ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అడ్వైజర్ సి.హెచ్. జనార్ధన్ రాజు రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు యు. మురళీకష్ణ, కన్వీనర్, రెడ్ క్రాస్ జనరిక్ మెడికల్ షాప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన కనిపించింది. ఆదివారం అలహరి నగర్, చింతరెడ్డి పాలెం ప్రాంతంలో ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ క్యాంపు నందు డెంటల్, ఆర్థో, న్యూరాలజీ, ఇ.ఎన్.టి, జనరల్ మెడిసిన్ వైద్యులతో సుమారుగా 200 మంది పేదలకు వైద్యసేవలందించడంతోపాటు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. 20 మందికి పైగా రక్తదానం చేశారు. సిహెచ్.అజయ్ బాబు,రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కన్వీనర్, టి. భాస్కర్ రెడ్డి, డిజాస్టర్ మేనేజ్మెంట్ కన్వీనర్, ఏ. సాయిరాం ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ నియమనిబంధనలకు విరుద్ధంగా ఎవరు బాణా సంచా తయారు చేసినా.. విక్రయించినా చట్టాన్ని అనుసరించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డ హెచ్చరించారు. ఆదివారం ఎస్పి కార్యాలయం నుంచి ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి, ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి బాణసంచా విక్రయించాలని సూచించారు.

నేడు కందుకూరుకు 'ప్రజా రక్షణ భేరి' యాత్ర

కందుకూరు : లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ,అసమానతలు లేని అభివద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో బస్సుయాత్ర జరుగుతుందని సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్‌కె గౌస్ ఓ ప్రకటనలో తెలిపారు. నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

'ప్రజా రక్షణ భేరి' సభను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి-ఉలవపాడు

లౌకికవాదం,ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి పేరుతో ఈనెల 15న విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ నవంబర్ 30న ఆదోనిలో ప్రారంభమైన బస్సు యాత్ర నేడు సాయంత్రం 4గంటలకు కందుకూరు వస్తుందని సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జీవీబీకుమార్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సాయంత్రం 5 గంటలకు సభ జరుగుతుందని, ఈ సభలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆదివారం ప్రజారక్షణభేరి వాల్ పోస్టర్ ను స్థానిక సిపిఎం నాయకులు ఉలవపాడు మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కందుకూరు లో జరిగే సభలో సిపిఎం మాజీ కార్యదర్శి పి.మధు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.ప్రభాకర్ రెడ్డి,ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కష్ణయ్య, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ హాజరవుతారన్నారు. వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం ఉలవపాడు మండల కమిటీ సభ్యులు కొమరగిరి శేషమ్మ, ఏలూరు నాగార్జున, ఎం ప్రహ్లాద్ ,ప్రజా సంఘాల నాయకులు మిట్టనోసల సుభా పాల్గొన్నారు.



వలేటివారిపాలెంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

లౌకికవాదం,ప్రజాస్వామ్య పరిరక్షణ,అసమానతలు లేని అభివద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణభేరి పేరుతో ఈనెల 15న విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదోనిలో ప్రారంభమైన బస్సు యాత్ర సోమవారం రానుందని, అక్కడ జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం వలేటివారిపాలెం మండల నాయకులు దువ్వూరి జాన్ కోరారు. ఆదివారం ప్రజారక్షణభేరి వాల్ పోస్టర్ ను సిపిఎం నాయకులు వలేటివారిపాలెం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. మండల నాయకులు సాదు చెన్నకేశవులు,ప్రజా సంఘాల నాయకులు మిట్టనోసల సుభాను, రైతు నాయకులు మాల్యాద్రి ఉన్నారు.



వైద్యకళాశాలకు లక్ష్మీకాంతమ్మ భౌతికఖాయాన్ని అప్పగిస్తున్న దృశ్యం

'కటికాల'కు మాతృవియోగం

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లుకు మాతృవియోగం కలిగింది. వెంకటేశ్వర్లు తల్లి కటికాల లక్ష్మికాంతమ్మ(88) ఆదివారం మృతిచెందారు. నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీకి ఆమె పార్థవదేహాన్ని వారికుటుంబ సభ్యులు మధ్యాహ్నం దానం చేశారు. లక్ష్మీ కాంతమ్మ పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీ ప్రొఫెసర్స్, డాక్టర్లకు స్వాధీనం చేశారు. లక్ష్మీకాంతమ్మకు నివాళి అర్పించినవారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ వెంకమరాజు, సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శివర్గ సభ్యులు పి చంద్రారెడ్డి, వత్తి సంఘాల నాయకులు జి.దయాకర్, అంకయ్య, డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి భోగేశ్వర రావు, ఎల్ఐసి నాయకులు బలరాం తదితరులు ఉన్నారు.



సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : ఇంటర్ చదువుతున్న గూడూరు కు చెందిన గిరిధర్ సాయికుమార్ కుమారుడు శశాంక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి చికిత్స పొందుతున్నారు. తల్లి దండ్రులు 2 నెలల పాటు అపోలో మరియు నారాయణ హాస్పిటల్స్ లో చికిత్స అందించారు. శశాంక్ చికిత్స పొందుతూ మరణించారు. దీంతో తల్లిదండ్రులు దిక్కులేని వారయ్యారు. దీంతో శశాంక్ చికిత్స నిమిత్తం వారు వెచ్చించిన ఖర్చులో కొంత భాగం అయినా సహాయం చేయాలన్న ఆలోచనతో ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేశారు. రూ. 4 లక్షల 50 వేల చెక్కును మంజూరు చేయించి ఆ చెక్కును ఆదివారం నెల్లూరులోని తన కార్యాలయంలో శశాంక్ తండ్రి గిరిధర్ సాయికుమార్ కు అందజేశారు. దీంతో ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డికి గిరిధర్ సాయికుమార్ కతజ్ఞతలు తెలిపారు.

ఆలయాల నిర్మాణానికి శ్రీకారం : కాకాణి

పొదలకూరు :సర్వేపల్లి నియోజకవర్గంలో రూ. 6 కోట్లతో 60 దేవాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం, నందివాయిలో ఆదివారం ఆయన పర్యటించి వివిధ అభివద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ చెంచు రామయ్య, మండల వైసిపి నాయకులు జి.గోపాల్ రెడ్డి, పి. రమణారెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్, సోమా భాస్కర్, పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

తపాలా ఉద్యోగుల సమస్యలపై చర్చ

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు పట్టణంలోని తపాలా కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ప్రాంతీయ సమావేశం జరిగింది. యూనియన్ నాయకులు ఆర్. గోవింద నాయక్ ,సి సుధాకర్ రాజు, శ్రావణ్ కుమార్, రమణయ్య ,పెంచలయ్య ,ఎస్ డి ఫైరోస్ ప్రాంతీయ సమావేశానికి హాజరయ్యారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ పై సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల ప్రమోషన్ పొందిన పోస్ట్మాన్ సదాశివయ్య ను ఘనంగా సన్మానించారు. రాపూరు, గుండవోలు, కలిచేడు, విలువూరు ,చేజర్ల, సైదాపురం, గూడూరు తదితర ప్రాంతాల జిడిఎస్ ఉద్యోగులు హాజరయ్యారు.

'చందన సిఎంఆర్' వీక్లీ డ్రా విజేత మొమిద్

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ :చందన సిఎంఆర్ దసరా దీపావళి వైభవాల కింద నిర్వహిస్తున్న ఐదో వీక్లీ డ్రా రూరల్ డిఎస్పి పి. వీరాంజనేయరెడ్డి తీశారు. నెల్లూరుకి చెందిన ఎస్.కె. ముమీద్‌ను కూపన్ నెంబర్ 38429 హీరో మోటర్ బైక్ విజేతగా ప్రకటించారు. గతవారం డైలీ విజేత 35 మందికి గ్రైండర్ ,మిక్సీ ,రైస్ కుక్కర్ ,ఇండక్షన్ స్టవ్, అందజేశారు. డిఎస్‌పి ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాల కిందట నెల్లూరులో చందనా బ్రదర్స్ షాపును నెలకొల్పి నెల్లూరు ప్రజల హదయాలను దోచుకుందన్నారు. 15 ఏళ్ల కిందట సీఎంఆర్ షాపింగ్ మాల్ నెల్లూరులో నెలకొల్పి ప్రజలకు అత్యంత తక్కువ ధరలకే వస్త్రాలు, బంగారు ఆభరణాలను అందజేయడం అభినందనీయమన్నారు. సీఎంఆర్ అధినేత మావూరి శ్రీనివాసరావు మేనేజర్ వాసు శైలేష్ పాల్గొన్నారు.



ఎపిడబ్ల్యుజెఎఫ్ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని ప్రభుత్వం ప్రసూతి, చిన్నపిల్లల విభాగంలో పండ్లు, బ్రడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అడహాక్ కమిటీ నాయకులు పి.బాలకృష్ణ, శ్రీధర్‌రెడ్డి, మునీంద్ర, కె కోటేశ్వరరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తమ యూనియన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయడమే కాకుండా సేవా కార్యక్రమాలు సైతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ క్రమంలో తమ యూనియన్ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ వైద్యశాలలోని బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశామన్నారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన జిజిహెచ్ ప్రసూతి విభాగం డాక్టర్లకు, నర్సింగ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అడహాక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



బ్రెడ్లు అందజేస్తున్న నాయకులు

డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 15 ,47 ,48 ,54 డివిజన్లో జెండాను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో అవినీతి అక్రమాలు అధికమైపోయాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందజేసేందుకు నిర్వహించాల్సిన పనిచేసేందుకు ప్రభుత్వ కార్యాలయాలలో నగదు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు నగర నాయకులు జగదీష్ బాబు సురేష్ సుబ్బరాయుడు జాఫర్ బాలు శివ మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు.




గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో "చెకుముకి సైన్స్ సంబరాలు 2023-24" గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఆదివారం పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్ కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్. బెజవాడ.రవికుమార్, 'చెకుముకి సైన్స్ సంబరాలు-2023-24' గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ.రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించడానికి చెకుముకి సంబరాలు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించడానికి జె.వి.వి. నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు పర్యావరణం, సమాజంపై అవగాహన పెంచుకొని సైన్సును నిత్య జీవితానికి అనువదించుకోవడం నేర్చుకోవాలన్నారు. అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు నాలుగుస్థాయిల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. నవంబర్ 10న పాఠశాల స్థాయి, 30 మండల/పట్టణస్థాయి, జిల్లాస్థాయి డిసెంబర్ 17, 2024 జనవరి 27, 28 తేదీల్లో రాష్ట్రస్థాయిలో జరుగుతాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ జె.వి.వి. ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, టి.సుబ్బరామశర్మ, జె.వి.వి. జిల్లా నాయకులు పాపిశెట్టి.జానకిరామ్, జి.కళ్యాణి, ఉపాధ్యక్షులు శ్రీకర్ల.వెంకయ్య, షేక్.ఖాదర్ భాషా, కే.హరినారపరెడ్డి, సి.కల్లయ్య, కార్యదర్శులు సి.హెచ్.శారద, గాదిరెడ్డి.మురళీకృష్ణ, కే.జాన్, కార్యవర్గ సభ్యులు ఎం.వి.ఎన్. ప్రసాద్, అమిరిశెట్టి.హాజరతయ్య, షేక్.ఖాదర్‌బీ, షేక్.జమీర్, మండవ.వెంకటరమణయ్య, ఎస్.రమణయ్య పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలంలోని నందవరం నుండి ఉదయగిరి వెళ్లే రహదారిపై నెర్దనంపాడు సమీపంలో మూల మలుపు వద్ద కల్వర్ట్‌పై పెద్ద గొయ్యి ఏర్పడడంతో ప్రమాదం పొంచి ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో మూలమలుపుల్లో పెద్ద గొయ్యి ఉండడంతో చూసుకోక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని వాపోతున్నారు. రోడ్డు వెడల్పు లేకపోవడం వల్ల అధిక బరువు, భారీ వాహనాలు, భారీ వల్ల కల్వర్టు కూలే ప్రమాదం ఉందని సమీపంలోని గ్రామస్తులు అంటున్నారు. రహదారి పొడవునా గుంతలు, కల్వర్టుపై గొయ్యి ఏర్పడినా రహదారులు భవనాల శాఖ అధికారులు చూసి చూడనట్లు అలసత్వం వహిస్తున్నారని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై కదిరినాయుడుపల్లి వద్ద కేతామన్నేరు బొగ్గేరుపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. మీ వదినపై గుంతలో ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. గుంతల వద్ద ఎన్‌హెచ్ అధికారులు ఎటువంటి హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని వాపోయారు. రాత్రి వేళల్లో వంతెనపై ఆదమరచి వాహనం నడిపినా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులు మరమ్మతులు చేపట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ఎన్‌హెచ్ అధికారులు గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.



దళితులపై వైసిపి చిన్న చూపు..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

వైసిపి ప్రభుత్వం దళితులపై చిన్నచూపు చూస్తోందని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పున్నూరు గ్రామంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతి అడుగు ప్రజల కోసమే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పున్నూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ, పూలతో ఆహ్వానించి బ్రహ్మరథం పట్టారు. గ్రామంలోని అన్ని గృహాలకు వెళ్లి తమ ప్రభుత్వం అవలంభించబోయే పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాలుగున్నర సంవత్సరకాలంలో 600మందికి పైగా దళితులపై దాడులు జరిగాయన్నారు. ఇప్పటివరకు ఒక్కరిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ఏ దళిత మంత్రి అయినా ఎంఎల్‌ఎ అయినా ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. 28మంది దళితులు అన్యాయంగా చనిపోయారన్నారు, వాటికి పరిష్కారం ప్రస్తుతం నాయకులే దళితుల చావుకు కారణమవుతున్నారు. జిల్లాలో కావలికి సంబంధించి కరుణాకర్ అనే దళితుడును, రూరల్‌కు సంబంధించి నారాయణను, ఉదయగిరికి సంబంధించి ఒక దళిత మహిళను సాంఘిక అత్యాచారం చేసి చంపేస్తే ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ఏ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వానికి ఎన్నికల సమయానికే అనగారిన వర్గాలు గుర్తొస్తాయని తప్ప మిగతా సమయంలో వారిని పట్టించుకోరన్నారు. గతంలో ఉన్న ఎస్‌సి ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు ఎందుకు దళితులకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఉంటూ ఎప్పుడు దళితులకు అండగా ఉంటుందని గతంలో దళితులకు పెద్దపీట వేసిన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని గుర్తు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా దళితసేన దారా విజయ్ కుమార్, పున్నూరు నాయకులు దేవ, సుమన్, మంగార కృష్ణ, ఈదురు చెన్నయ్య, గంపల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నాగరాజుకు నంది అవార్డు

ప్రజాశక్తి-కావలి



వంశీ (బర్కిలీ) ఇంటర్నేషనల్, కళా నిలయం, సాంస్కృతి సంస్థల సేవాసంస్థ ఆధ్వర్యంలో "దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలు" పురస్కరించుకొని హైదరాబాద్ విశ్వవిఖ్యాత "శ్రీ త్యాగరాయ గాన సభ" ప్రధాన వేదికలో సినీరంగం, సేవారంగంలో విశిష్ట సేవలు చేసిన ప్రముఖులలో ఒకరైన కావలి ప్రాంతానికి చెందిన డాక్టర్ పొట్లు నాగరాజుకు నంది అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, దైవజ్ఞ శర్మ, శంకరాభరణం మూవీ ఫేమ్ రాజ్యలక్ష్మి, ప్రముఖ సినిమా సీనియర్ హీరోయిన్ కృష్ణకుమారి, సుడిగుండాలు మూవీ సంధ్యారాణి, జబర్దస్త్ అప్పారావు, ప్రముఖ దర్శకులు అల్లాని శ్రీధర్, సీనియర్ నటులు శక్తి కాంతారావు తనయుడు రాజా, తాడేపల్లి రామకృష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

"బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ"

ప్రజాశక్తి-కావలి

16వ వార్డు ఇందిరమ్మ కాలనీలో ఆదివారం రాత్రి కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో విచ్చేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. అనంతరం అక్కడి ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో ముఖ్యంగా రోడ్లు, వీధిలైట్లు, త్రాగునీటి సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే కమిషనర్‌తో మాట్లాడి పరిష్కారం చేస్తామని తెలియజేశారు. త్వరలోనే రానున్న ప్రభుత్వంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

నిర్లక్ష్యం వహిస్తే పెను విషాదమే..

- డిఎఫ్‌ఒ వి.శ్రీనివాసులరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

దీపావళి పండుగ వచ్చిందంటే చాలు చిన్నా.. పెద్దా.. అందరికీ సంతోషమే. టపాసులు కాల్చేందుకు పిల్లలు ఎంతో ఉత్సాహం చూపిస్తుంటారు. ఆ సంతోషంలో చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలకు గురై విషాదాన్ని నింపుతుంటారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అగ్ని ప్రమాదాలు లేని దీపాల వెలుగులో కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందోత్సాల మధ్య దీపావళి పండుగ జరుపుకోవాలి. దీపావళి పండుగ రోజు సంతోషంగా.. ఆనందంగా టపాసులు కాల్చేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో డిఎఫ్‌ఒ శ్రీనివాసులరెడ్డి మాటల్లో...



ప్రశ్న. దీపావళి పండుగ రోజు టపాసులు కాల్చే సమయంలో ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా కుటుంబ సభ్యులందరూ ఆనందంగా జరుపుకోవాలంటే అగ్నిప్రమాదాల నివారణకు ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాపారస్తులకు, ప్రజలకు మీరు అందజేస్తున్న సలహాలు , సూచనలు ఏమిటీ..?

జవాబు. దీపావళి పండుగ రోజు పిల్లలు, పెద్దలు టపాసులు పేల్చేందుకు నిప్పు అంటించి దూరంగా వెళ్లడం.. టపాసు పేలుతుందని కొద్ది సమయం వేచి చూడటం రొటీన్‌గా చూస్తుంటాం. అయితే నిప్పు అంటించిన టపాసు పేలలేదని నిర్లక్ష్యంగా కాలితో పక్కకు తోయడం, తిరిగి మళ్లీ నిప్పుపెట్టడం వంటివి చేస్తుంటారు. ఈ విధంగా చేయడం చాలా తప్పు. అటువంటి సమయంలో టపాసులు ఒక్కసారిగా పేలుతుంది. ఏ మాత్రం ఊహించని విధంగా టపాసులు పేలడంతో పెనుప్రమాదానికి గురికావాల్సి వస్తుంది. దానిని గుర్తించి పేలని టపాసులపై నీటిని పోసివేయాలి. ఈ పని చేయడం వల్ల ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. క్రాకర్స్ కాల్చే సమయంలో నిప్పురవ్వలు ఎగిరి వంటిమీద పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి చిన్న,పెద్దా అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కాటన్ దుస్తులు ధరించడం, కళ్లకు అద్దాలు పెట్టుకోవడం, కాళ్లకు చెప్పులు వేసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మంచిది. క్రాకర్స్ కాల్చే సమయంలో పరిసర ప్రాంతాల్లో గుడిసెలు, గడ్డివాములు, గోదాములు ఉంటే అగ్నిప్రమాదాలు జరిగితే ప్రమాద తీవ్రత తగ్గించేందుకు, నీటిని, ఇసుకను దగ్గరగా ఉంచుకోవాలి, ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందజేయాలి.

ప్రశ్న. టపాసులు విక్రయించేందుకు ప్రతేడాది తాత్కాలిక లైసెన్స్‌లు ప్రభుత్వం అందజేస్తుంది. ఈ ఏడాది ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు. ఎంత మందికి అనుమతులు ఇచ్చారు.?

జవాబు. ప్రతేడాది దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ విక్రయించేందుకు ప్రభుత్వం తాత్కాలిక లైసెన్స్‌లు ఇస్తుంది. అయితే ఈ తాత్కాలిక లైసెన్స్‌లు కావాలనుకొనే వారు వారి సమీప సచివాలయం, రెవెన్యూ, పోలీసు శాఖల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ తీసుకొని, అగ్నిమాపక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటి వరకు (శనివారం) తాత్కాలిక లైసెన్స్ కోసం పది దరఖాస్తులు మాత్రమే అందాయి. జిల్లా ఉన్నతాధికారుల సలహాలు, సూచనలు మేరకు రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖ సంయుక్తంగా సమావేశాలు నిర్వహించి నగర, రూరల్ నియోజకవర్గాలకు వేరు వేరుగా దుకాణాలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇస్తుంది. ప్రభుత్వం నుంచి లైసెన్స్‌లు తీసుకున్న వారుప్రభుత్వం కేటాయించిన ప్రాంతంలో మాత్రమే క్రాకర్స్ విక్రయించాలి. అందుకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న. నగర, రూరల్ నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వం సూచించిన ప్రాంతాల్లో టపాసులు విక్రయించేందుకు ఏర్పాటు చేసుకొనే దుకాణాల వద్ద అగ్నిప్రమాదాలు నివారణకు ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకుంటారు. నగరంలో లైసెన్స్‌లు లేకుండా టపాసులు విక్రయించే వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు..?

జవాబు. టపాసులు విక్రయించుకొనేందుకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. ఒక్కొక్క దుకాణానికి కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలి. ఏ ప్రాంతంలో అయితే దుకాణాలు ఏర్పాటు చేసుకుంటారో ఆయా ప్రాంతంలో డ్రమ్ముల్లో నీటిని నిల్వ చేసుకోవాలి. ఇసుక నింపిన బక్కెట్లు అందుబాటులో ఉంచుకోవాలి. అదే విధంగా అగ్నిమాపక శాఖ అవుట్‌పోస్టు ఏర్పాటు చేసి అగ్ని ప్రమాదాలు సంభవిస్తే నివారించేందుకు ఫైరింజన్ సిద్ధంగా ఉంటుంది. ఫైయిర్ సేఫ్టీ పరికరాలను సిద్ధంగా ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అంతే కాకుండా ఒక అవుట్‌పోస్టును సైతం ఏర్పాటు చేసే విధంగా నిర్ణయం తీసుకున్నాం. అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే ప్రజలు 101టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారం అందజేయాలి. అదే విధంగా అగ్నిమాపక సిబ్బంది ఆయా ప్రాంతాలను పర్యవేక్షిస్తుంటారు. ప్రభుత్వం నుంచి తాత్కాలిక, పర్మినెంట్ లైసెన్స్‌లు లేకుండా టపాసులు అమ్మడం నేరం. నగరం, రూరల్ ప్రాంతాల్లో పోలీసులు, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ అధికారులు బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా టపాసులు విక్రయిస్తున్నట్లు అధికారులు తనిఖీలు చేస్తున్న సమయంలో గుర్తిస్తే ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజలు సైతం ప్రభుత్వం అనుమతి ఇచ్చిన దుకాణాలల్లోనే క్రాకర్స్ కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలచేత టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

ముఖాముఖి


మాట్లాడుతున్న మహిళలు

సమస్యలను పరిష్కరించండి సారూ..

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలోని దండిగుంట గ్రామం ఎస్‌టి, బిసి కాలనీల్లో తమ వీధిలో సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానిక మహిళలు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అన్ని వీధులకు సిమెంటు రోడ్లు అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారు. కాలనీలో తమ వీధిని మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. చినుకు పడితే వీధి మొత్తం బురదమయమవుతూ ఇంటి నుండి బయటకు రాలేని పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు మహిళలు బయటకు రావాలంటే ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. వీధిలో సిమెంట్ రోడ్డు లేకపోవడంతో కాలు జారి మహిళలు వృద్ధులు పిల్లలు కింద పడి గాయాల పాలవుతున్నారన్నారు. వర్షపు నీరు మురుగునీరు పోయేందుకు కాలువలు లేకపోవడంతో నీరు నిల్వ ఉండి దోమలకు కంటిమీద కునుకు లేకుండా ఇబ్బంది ఎదుర్కొంటున్నామన్నారు. వీధి ఎదురుగా అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు చదువుకునేందుకు వెళ్లాలన్నా వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వీధి పక్కనే ఉన్న శ్మశాన వాటికకు సైతం సరైన దారి లేని పరిస్థితి ఉందని తెలియజేశారు. గ్రామంలో అన్ని వీధులకు సిమెంట్ రోడ్డు వేసి తమ వీధికి వేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. స్థానిక నాయకులకు అధికారులకు పలుమార్లు చెప్పిన కంటి తుడుపుగా మట్టితోలి చేతులు దులుపుకుంటున్నారు. గ్రామంలో తమ వీధిని కూడా గుర్తించి సిమెంటు రోడ్డు నిర్మించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో మహిళలు మేక అంజమ్మ, రాధ, చెముడురి రాజేశ్వరి, మాధవి, పాతని అంకమ్మ తదితరులున్నారు.

రాష్ట్రంలో కరువు విలయతాండవం

ప్రజాశక్తి - కావలి రూరల్



రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తుందని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తు న్నారని సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి దామా అంకయ్య మండిపడ్డారు. ఆదివారం కావలి జర్నలిస్టు క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉంటాయని గత సంవత్సరమే వాతావరణ శాఖ హెచ్చరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. రైతులకు సూచనలు చేయడం పంటలు మార్పు చేయకపోవడం ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించలేక పోవడంతో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రాష్ట్రంలో 444 మండలాలు కరువు మండలాలుగా ఉండగా సిపిఐ పోరాట ఫలితంగా 107 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటింటినట్లు తెలిపారు. కరువు మండలాలుగా ప్రకటించిన వాటిలో నెల్లూరు జిల్లాలో ఒక్క మండలం కూడా లేకపోవడం కడు శోచనీయమన్నారు. జిల్లాలో 35 మండలాల్లో 50 శాతం లోపే వర్షపాతం నమోదైందన్నారు. చంద్రబాబుపై పెట్టే శ్రద్ధను కాస్త తగ్గించి రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై దృష్టి పెట్టాలన్నారు. చంద్రబాబు హయాంలో వర్షాలు పడవని జగన్ చెప్తూ ఉండేవారని, కాబట్టి తన కాలంలోనూ పడలేదని చెప్తే ఆ నింద తన పైకి వస్తుందని వర్షాలు పడకపోయినా కూడా కరువు మండలాలుగా ప్రకటించాల్సిన వాటిని ప్రకటించకుండా చేస్తున్నారని అనిపిస్తునట్లుందన్నారు. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో సిపిఐ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పర్యటన జరుపుతున్నారని అందులో భాగంగా 10వ తేదీన జిల్లాలోని కరువు ప్రాంతాల్లో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య, జగదీష్ పర్యటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తన నానుడి వైఖరి విడనాడే వరకు పోరాడుతామని, వెంటనే కరువు మండలాలు ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పొర్తి నాగరాజు పాల్గొన్నారు.

నేడు కావలికి 'ప్రజారక్షణ భేరి'

ప్రజాశక్తి-కావలి రూరల్ : అక్టోబర్ 30వ తేదీన కర్నూలు జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించిన ప్రజా రక్షణ బేరి బస్సు యాత్ర సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కావలికి వస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు యాత్ర ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలా వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయనున్నట్లు తెలిపారు. ప్రజలు కార్మికులు రైతులు ఉద్యోగుల సమస్యలను కూడా తెలుసుకుంటామన్నారు. ఈ యాత్రలో సిపిఎం కేంద్ర, రాష్ట్ర, జిల్లా నాయకులు ఉంటారని కావలి పట్టణంలో ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో నాయకులు ప్రసంగిస్తారని తెలిపారు. కావలి పట్టణ ప్రజలు కార్మికులు రైతులు ఉద్యోగులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కోవూరులో...


ప్రజాశక్తి-కోవూరు : సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర తేది సోమవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు నుండి బయల్దేరి కోవూరులోని బజార్ సెంటర్‌కు చేరుకొని అక్కడ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీ బయల్దేరుతుందని సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శేషయ్య ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ప్రచార భేరి యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సతీష్ రెడ్డి సేవలు అందరికీ ఆదర్శం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

దేశం గర్వించదగ్గర శాస్త్రవేత్త, మాజీ డిఆర్‌డిఒ చైర్మన్ గుండ్రా సతీష్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని, ఇలాంటి వారిని చూసి మరెంతో మంది తాము పుట్టిన గ్రామాలకు సేవ చేసేందుకు ముందుకు వస్తున్నారని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహిమలూరు గ్రామంలో మాజీ డిఆర్‌డిఒ చైర్మన్ గుండ్రా సతీష్ రెడ్డి దాతృత్వంతో శంకర నేత్రాలయం, చెన్నయ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించి ఉచిత కంటి వైద్య శిబిరంలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇంతటి స్థాయిలో కంటి శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లు పరిశీలించారు. శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో ఆపరేషన్లు చేయించుకుని పలువురు వృద్ధులు, మహిళలతో మాట్లాడారు. వైద్యశాల ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. శంకర నేత్రాలయం వారు ఆపరేషన్లు నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకున్న మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ వాహనాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. శంకర నేత్రాలయ అందరికీ కంటికి సంబంధించిన ఆపరేషన్లు చేసేందుకు మొబైల్ యూనిట్ వాహనాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఆపరేషన్లు నిర్వహించడం చాలా అభినందించాల్సిన విషయమని పేర్కొన్నారు. అనంతరం ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ వ్యక్తి, ప్రపంచంలోనే ప్రముఖుడు అయిన గుండ్రా సతీష్ రెడ్డి మహిమలూరు తన స్వగ్రామానికి సేవ చేస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. అలాంటి వ్యక్తి తమ గ్రామానికి అవసరమైన అన్నింటినీ అందజేస్తూ గ్రామానికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఇలాంటి వ్యక్తి చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన ఆమెరికాలో ఉంటున్న డాక్టర్ రూబి నెహర్ రూ.18లక్షలు సేవా కార్యక్రమాల నిర్వహణకు అందచేశారని, ఈ సందర్భంగా ఆమెకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇలా ప్రతి పంచాయతీని అభివృద్ధి చేసేందుకు ఇలాంటి వ్యక్తులు ముందుకు వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. తాము పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని అనేక మందికి మనసులో ఉన్నా ఎలా చేయాలో తెలియక ఉన్న సమయంలో అందరి భాగస్వామ్యంతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిందే ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం అని తెలిపారు. ఈ డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు చేసిన అనంతరం వేరే రాష్ట్రాల్లో, దేశాల్లో ఉన్న వారు ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా భాగస్వామ్యులవుతున్నారని, వారు తమ గ్రామంలో సూచించిన అభివృద్ధి పనులను ఎడిఎఫ్ ద్వారా పూర్తి చేస్తున్నామని, వారు పంపే ప్రతి రూపాయి అభివృద్ధి పనులకు వినియోగిస్తామని వివరించారు. నెలవారీ జీతాలు తీసుకునే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సైతం ఎడిఎఫ్ ద్వారా తమ గ్రామాల అభివృద్ధికి నెల జీతం నుంచి నగదు అందజేస్తామని ప్రకటిస్తున్నారని, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఈ ఎడిఎఫ్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆత్మకూరు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని, ప్రతిఒక్కరి సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్, శంకర నేత్రాలయం డాక్టర్ అరుణ్ కుమార్, వైసిపి నాయకులు చెరుకూరి శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో 8,9 వార్డులోని ఎస్‌ఇ మహిళలకు 7వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్ బేగం, జమీర్‌బాషా దంపతుల ఆధ్వర్యంలో గిరిజనులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ సర్దార్, డాక్టర్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి శివకోట రెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ తిరుపతమ్మ, 23వ వార్డు కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడు, ముజ్జు చిన్నపరెడ్డి, చైతన్య, చిన్న, కొండ వెంకటేశ్వర్లు, వార్డు వలంటీర్లు పాల్గొన్నారు.

'చలో విజయవాడ' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

చలో విజయవాడ నవంబర్ 15న జరిగే భారీ బహిరంగ సభకు కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో తరలిరావాలని సిపిఎం మండల కార్యదర్శి ఫర్దీన్ బాషా, రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య కోరారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో వారు మాట్లాడుతూ ఛలో విజయవాడ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ప్రజా రక్షణ భేరి చలో విజయవాడ నవంబర్ 15న తరలి రావాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు మనలనందరినీ కలవరపరుస్తున్నాయని ఎవరో వచ్చి మనల్ని ఉద్ధరిస్తారని ఎదురు చూసే కన్నా మన బతుకులను, రాష్ట్ర భవిష్యత్తును సక్రమ మార్గాన నడిపించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించే అవశికత వచ్చిందన్నారు. ఈ ఉద్యమంలో సిపిఎం ప్రజలతోపాటు ఉంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకట్ట వేసేందుకు చేపట్టే ఈ బహిరంగ సభను ప్రతి ఒక్కరూ నడుం బిగించి భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, నాగరాజ్, నాయబ్, తదితర మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలను మార్చాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-వరికుంటపాడు



మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు వి వి శేషులు, ప్రధాన కార్యదర్శి జి వి చలపతి శర్మ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరికుంటపాడు యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని పిఆర్‌సి బకాయిలను డిఎ అరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. ప్రాథమిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న పాఠశాల విలీనాన్ని పునపరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా ఒకటో తేదీ జీతాలు లేకపోవడంతో ఇంటి లోన్ తీసుకున్న ఉద్యోగులు బ్యాంకులోన్ ఇఎంఐ కట్టలేక ప్రతినెలా పెనాల్టీ చెల్లించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అలాగే సిబిల్ పాయింట్స్ తగ్గడం మళ్లీ లోనుకు పోతే వాళ్లు తిరస్కరించడం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రతినెలా సక్రమంగా జీతాలు చెల్లించాలని కోరారు. జిల్లా, మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో ఎన్నికల ప్రధాన అధికారిగా తిరుపతయ్య పాల్గొని ఎన్నిక నిర్వహించారు. మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా పి.వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా ఎల్ వినారాయణ, సహాధ్యక్షులుగా పి.రాధాకృష్ణ, డి.రమణయ్య, ఎస్.నిర్మల, ప్రధాన కార్యదర్శి వి వి సుబ్రహ్మణ్యం, కోశాధికారి డి.చంద్రమౌళి, మహిళాకన్వీనర్ ఆర్.భవాని, కోకన్వీనర్ కె.భువనేశ్వరి, జిల్లా కౌన్సిల్లర్ కె.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్‌కె.కరీముల్లా, జి.హజరత్, ఆర్.నాగార్జున, ఎస్ హెచ్ ప్రసాద్, కె వి కాంతారావు, డి.వెంకటేశ్వరరావు, కె.హేమలతలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బాల రాగయ్య, జిల్లా బాధ్యులు, రాష్ట్ర బాధ్యులు మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రావు నేత్రదానం

ప్రజాశక్తి-కావలి :



మూర్తిశెట్టి వారి వీధికి చెందిన అలహరి జగన్మోహన్ రావు (60) వృద్ధాప్యంతో ఆదివారం మరణించగా, కుటుంబ సభ్యులు రెడ్‌క్రాస్ సహకారంతో వారి నేత్రాలను దానం చేశారు. నెల్లూరు మోడరన్ కంటి ఆసుపత్రి సిబ్బంది కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు కుమారుడు సాయికుమార్ మాట్లాడుతూ ఇది తమ కుటుంబంలో జరిగిన మూడవ నేత్రదానమని తెలిపారు. తమ నాయనమ్మ, సోదరుడు కూడా నేత్రదాతలన్నారు. చని పోయిన వారి నేత్రాలను కాటికి పంపకుండా కార్నియాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపు కల్పించడం తమకు ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, కుటుంబసభ్యులు అలహరి సుబ్బారావు, సాయి సుమంత్, మోడరన్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు వైసిపి అన్యాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు తీవ్ర అన్యాయం చేశారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు తెలిపారు. ఆదివారం ఆత్మకూరు బస్టాండ్ ఆవరణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న అరాచకాలపై ఆయన మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన అనంతరం ఎప్పుడూ ఈ రాష్ట్రంలో జరగని దాడులు, అత్యాచారాలు, దౌర్జన్యాలు, రాష్ట్రంలో ఎస్‌సి ఎస్టఇలపై జరుగుతున్నాయన్నారు. ఎన్నికల ముందు ఎస్‌సి ఎస్‌టిలకు అండగా ఉంటానని నమ్మబలికిన ఈ ప్రభుత్వం వారిపై దాడులు చేయడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ప్రభుత్వానికి 2024లో సరైన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు. సమన్యాయం పేరుతో ఎస్‌సి ఎస్‌టిలకు తీవ్ర అన్యాయం చేశారని దళితులపై దాడులు అత్యాచారాలు జరుగుతున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం స్పందించక పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాలో దళితయువకుడిపై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, చంద్ర వెంకటసుబ్బా నాయుడు, నాగభూషణమ్మ (మాజీ కౌన్సిలర్), శ్రీకాంత్ నారాయణ (మాజీ కౌన్సిలర్), ఆత్మకూరు నియోజకవర్గంలోని ఎస్‌సి సెల్ నాయకులు సోమవరపు హజరత్, ఉదయగిరి సుధాకర్, జోగుంట కొండయ్య, ఆత్మకూరు తిరుపతయ్య, మనోజ్, సునీల్, పవన్, ప్రవీణ్, జనార్ధన్, కిరణ్, శ్రీను, వెంకయ్య, సాబ్జన్, టిడిపి నాయకులు పాల్గొని నిరసన తెలిపారు.

గొర్రెల చోరీకి యత్నం

ప్రజాశక్తి-వరికుంటపాడు: గొర్రెల కాపరిని బెదిరించి గొర్రెల చోరీకి యత్నించిన సంఘటన మండలంలోని విరువూరు గ్రామ శివారు ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బత్తుల వెంకట రమణ గొర్రెలను కాసుకుంటూ జీవనం సాగిస్తు న్నారు. రోజులాగే శనివారం రాత్రి గ్రామ శివారు ప్రాంతంలో జవాబు ఉంచి అక్కడే కాపలాగా పడుకున్నాడు. అర్ధరాత్రి ప్రాంతంలో ముఖాలకు ముసుగులు ధరించి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వెంకటరమణ దగ్గరికి వెళ్లి గొంతుపై కత్తి పెట్టి బెదిరించి అరవకుండా మూతికి గుడ్డ కట్టి చోరీకి పాల్పడబోయారు. అదే సమయంలో పామూరు నుండి విరువూరు వైపు బైకులు వస్తుం డడం గమనించిన దుండగులు పరారైనట్లు తెలుస్తోంది. బాధితుడు తీరుకొని వరికుంటపాడు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నట్లు సమాచారం. మండలంలో గత కొన్ని రోజులుగా వరుస దొంగతనాలు జరుగుతుం డడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

వేలం నిర్వహించకుండా చేపల వేట..

ప్రజాశక్తి-విడవలూరు: ప్రతియేటా చెరువుల్లో చేపలు వదిలేందుకు పంచాయతీ అధికారులు వేలంపాటలు నిర్వహిస్తారు. ఆ వచ్చే డబ్బును పంచాయతీలో అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంటారు. మండలంలోని చౌకచర్ల గ్రామంలోని చేపల చెరువుకు వేలంపాట ముందుకు సాగట్లేదు. గతేడాది రూ.74వేలకు వేలంపాట పోగా గడువు జులైకి ముగిసింది. జూలై నుండి ఇంతవరకు ఈ ఏడాది ఆ చెరువుకు వేలంపాట నిర్వహిం చలేదు. ఇదే అదునుగా చెరువులో పలువురు అనధికారికంగా ఇష్టానుసారంగా చేపలు వేట చేస్తున్నారు. ఈ విషయమై మత్స్యశాఖ అధికారులను అడగగా గతేడాది వేలంపాట పాడిన వారు రెండు పసలు (లీజు) దాదాపు రూ. 1,48000. బకాయలు రావాల్సి ఉందని, దానికి వేలం 10వ తేదీన నిర్వహించనున్నట్లు నోటీసులు సైతం జారీ చేసినట్లు తెలిపారు. ఇదివరకే మూడుసార్లు నోటీసులు జారీ చేసిన అంత మొత్తం వేలానికి ఎవరు ముందుకు రావడం లేదన్నారు. అనధికారికంగా చేపలు పడు తున్న విషయం గతంలో తమ దృష్టికి వచ్చింది ఇప్పుడు రాలేదనడం గమణార్హం. ఇకనైనా సంబంధిత అధికారులు చెరువులను సకాలంలో వేలం నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కరువు మండలాలు 103

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

డిజాస్టర్ మేనేజ్మెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్రంలో 103 మండలాలను కరువు మండలాలుగా గుర్తించామని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించారు. పట్టణంలోని మాగుంట లేఅవుట్‌లో గల వైసిపి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. సాధారణంగా 574.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 487.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు.కావలసిన దానికన్నా 87.2 మిల్లీమీటర్లు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. అందువల్ల రైతులకు


మాట్లాడుతున్న మంత్రి కాకాణి

40 శాతం సబ్సిడీతో 89 వేల మందికి 40 కోట్ల 45 లక్షల రూపాయల విలువ చేసే శనగ విత్తనాలను రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. నిర్దేశించిన పంటలు వేసి ఆశించిన దిగుబడి రాక, పాక్షికంగా లేదా పూర్తిగా నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ సొమ్మును డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని తెలియజేశారు. పారుదల కాలువ చివర భూములు కలవారు, బోరు బావి కింద సాగు భూమి రైతులు తక్కువ రోజులలో కోతకొచ్చే వరి లేక ఆరుతడి పంటలను సాగు చేయాలని వాటికి సంబంధించిన విత్తనాలను ప్రతి రైతూ భరోసా కేంద్రాలలో సిద్ధంగా ఉంచామన్నారు. కరువు మండలాల ప్రకటనలో ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కేంద్రం విధి విధానాలు నియమ నిబంధనల ప్రకారమే ప్రకటించడం జరుగుతుందని దానినే మేము అనుసరించామన్నారు. గత ప్రభుత్వంలో రైతులను మోసం, దగా చేసిన నాయకులు ఇప్పుడు స్టీరింగ్ కమిటీ పేరుతో ఏ ముఖం పెట్టుకుని రైతుల వద్దకు వస్తారని ప్రశ్నించారు.

పేదలెవరో..పెత్తందారులెవరో జగన్ చెప్పాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

భారతి సిమెంట్ లో 2,38,60,435 షేర్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉన్నాయని ఆ షేర్ల విలువ రూ.2500 కోట్ల పై మాటేనని పేదలు ఎవరో పెత్తందారులు ఎవరో జగన్ సమాధానం చెప్పాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. నెల్లూరు నగరంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ఆయన సతీమణి భారతి కలిసి 4వేల కోట్లకు పైగా షేర్లు ఉన్నాయన్నారు. భారతి సిమెంట్స్ లాభాల్లో ఉందని సంవత్సరకాలంలో



మాట్లాడుతున్న ఆనం వెంకటరమణారెడ్డి

రూ.235 కోట్లు ఆదాయం చూపారన్నారు. భారతి సిమెంట్ 2001 నుంచి 2014 వరకు 10 ఓవర్ రెండు వేల కోట్లకు ఎలా పెరిగిందని దీనికి సమాధానం చెప్పాలన్నారు. వైఎస్సార్ 30 లక్షల హౌసింగ్ ఇళ్లకు భారతి సిమెంట్ వాడారా లేదా అని సమాధానం చెప్పాలన్నారు. వైఎస్ భారతికి ఏడాదికి రెండు కోట్ల 90 లక్షల జీతం తీసుకుంటున్నారని కోటి అలవెన్స్ తీసుకున్నది వస్తావా మా కాదా అని ప్రశ్నించారు. 2018లో రూ.1077 కోట్లు నుంచి గత ఏడాదికి రూ.2009 కోట్లకు ఎలా పెరుగుతుందని దీనికి సమాధానం చెప్పాలన్నారు. సిమెంట్ పుణ్యమా అని మిగిలిన సిమెంట్ కంపెనీలన్నీ మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. భారతదేశంలో ఒక్క రూపాయి కూడా బ్యాంకు అప్పు లేని సిమెంట్ కంపెనీ భారతి సిమెంట్ అని ఇప్పుడైనా పేదలు ఎవరో పెత్తందారులు ఎవరో తెలిసిపోతుందన్నారు.

సైడు కాలువల్లేక ప్రజల అవస్థలు

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలోని వరిణి గ్రామంలో సైడు కాలువలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజూ గ్రామంలోని ఇళ్లల్లో నుండి వస్తున్న మురుగునీరు, ఇటీవల కురిసిన వర్షాలకు నీరు వీధిలో నిండి ఇంటి ముందు నిలుస్తున్నాయి. కొద్దిపాటి వర్షానికే నీరు నిలుస్తుందండంతో ఇంటి నుండి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. పాలకులు, అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామస్తులే కాలువ తీసుకున్నారు. వారి భాధను స్థానిక ఎంఎల్ఎ చొరవ తీసుకొని సైడు కాలువ నిర్మిచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రతి ఒక్కరూ ఓటును సరిచూసుకోవాలి

జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

ప్రతి ఒక్కరూ వారి వారి డివిజన్ పరిధిలోని పోలింగ్ బూత్‌లో ఓటు ఉందో లేదో సరిచూసుకోవాలని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన జనసైనికులతో కలిసి నగరంలోని అన్ని డివిజన్లో ఉన్న పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిన్న, ఈరోజు ఓటర్ల స్పెషల్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోలింగ్ స్టేషన్లో ఓటర్ లిస్టుతో పాటు బిఎల్ఒ లు అందుబాటులో ఉన్నారా లేదా తెలుసుకున్నారని తెలిపారు. ఓటర్ లిస్టులో ఓటర్ పేరు ఉందో లేదో పరిశీలించుకుని లేనిచో మళ్లీ ఓటును నమోదు చేసుకోవచ్చన్నారు. ఎంతమంది కొత్తగా ఓటుకు దరఖాస్తు చేసుకున్నారు, చేర్పులు మార్పులు , తదితర విషయాలను ఆయన బిఎల్ఒల ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్, డివిజన్ ఇన్‌ఛార్జిలు, తదితరులు పాల్గొన్నారు.



రైతుల్లో ఆశలు నింపిన వర్షం

ప్రజాశక్తి-వరికుంటపాడు: గత కొన్ని నెలలుగా అనావృష్టితో ఇబ్బంది పడుతున్న రైతులకు ఆదివారం కురిసిన వర్షం ఎంతో మేలు జరుగుతుందని మెట్ట ప్రాంత రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎడగారు పంటలతోపాటు మెట్ట పైర్లకు కూడా ఈ వర్షం మేలు చేసింది. ఆదివారం మండలంలోని విరువూరు, కృష్ణంరాజు పల్లి, కొండాయపాలెం పెద్దిరెడ్డిపల్లి ఇసుకపల్లి, కాంచెరువు, గువ్వాడి, గొల్లపల్లి, మహమ్మదాపురం, తిమ్మారెడ్డిపల్లి, రామాపురం తదితర గ్రామాలలో ఓ మోస్తారు వర్షం కురిసింది. దాంతో దుక్కులు దున్నుకున్న రైతులు పంటలు సాగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. అలాగే పశు గ్రాసం కోసం ఇబ్బంది పడుతున్న వారికి సైతం ఈ వర్షం కొంత మేలు చేసినట్లేనని పశుపోషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనప్పటికీ అనుకోని వర్షంతో రైతులు కొంతమేర అర్థం వ్యక్తం చేస్తుండగా మరి కొంతమంది వర్షాలు పడతాయి ఇకపై ఇబ్బందులు ఏమి ఉండవులే అనే ధైర్యంతో సాగుకు సన్నద్ధమవుతున్నారు. వరికుంటపాడు మండలంలో ఎక్కువగా మెట్ట పైర్లు వేసేందుకే అనువుగా ఉంటుంది. అందువల్ల ఈ వ్యవసాయ సీజన్లో పంటలు వేసేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉంది.



డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి -నెల్లూరు :డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా ఆదివారం బుజబుజ నెల్లూరు ప్రాంతంలోని మిట్టమీద సెంటర్, భగత్ సింగ్ కాలనీ, నాగమ్మ కాలనీ, మెయిన్ రోడ్డు సెంటర్ ప్రాంతంలో డి వైఎఫ్ఐ జెండాను ఆవిష్కరిం చారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు వంకదారి శ్రీనివాసులు, మాజీ నాయకులు కొండా ప్రసాద్ , మాట్లాడుతూ డివైఎఫ్ఐ దేశంలోనే అతి పెద్ద యువజన సంఘంగా ఉంది నిరుద్యోగ యువ తీ యువకులు కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ, తదితర సామాజిక కార్యక్రమాలు, ఉద్య మాలలో ముందుంటుందన్నారు. నేడు జరుగుతున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ యువత అంతా కూడా అధ్యయనం చేసి పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొని విశాఖ ఉక్కు రక్షణకై కడప ఉక్కు పరిశ్రమ సాధనకై ఈనెల 8వ తేదీ జరుగుతున్నటువంటి రాష్ట్ర బంద్ లో యువతీ యువకులు విద్యాసంస్థలు అందరూ సహకరించి పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ మోహన్, కే రవి, తిరుపాల్, అల్లా భాష, సుమంత్, రమేష్, సాబ్ జాన్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



ధర్నా చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అల్లూరు

పట్టణంలో ఆదివారం దళితులు పెద్దఎత్తున అంబేద్కర్ విగ్రహం వద్ద చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ విజయవాడలో జరిగిన తుమ్మలపల్లి కళాక్షేత్రం బుడగజంగాల సభలో సజ్జల రామకష్ణారెడ్డి బుడగజంగాలను ఎస్.సి.లో చేర్చి అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపించి ఉన్నామన్నారు. త్వరలో మీకు ఎస్.సి. సర్టిఫికెట్లు ఇప్పిస్తానని, శంభన "కాపులకు ఎస్.సి. సర్టిఫికెట్లు ఇప్పిం చామని చెప్పడం బుడగ జంగాలకు ఎస్.సి. సర్టిఫికేట్లు ఇప్పిస్తాననడం దళితు లను అణిచివేయడం దారుణమన్నారు.ఈ విధంగా దళిత కులాల్లో ఇతర కులాలను చేర్చి ఎస్.సి. రిజర్వేషన్‌ను నిర్వీర్యం చేస్తు న్నా రన్నారు. ఈ రిజర్వేషన్ ఎస్.టి.లలో గిరిజన తెగల్లో బోయలను చేర్చి అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతి పంపినామని, 15 రోజుల్లో అందరికీ తాత్కాలిక ప్రాతిపదికన ఎస్.సి., ఎస్.టి. సర్టిఫికెట్లు ఇప్పిస్తామని చెప్పడం రాజ్యాం గాన్ని ఉల్లంఘిం చడమేనని తెలిపారు. సజ్జల రామకష్ణారెడ్డి అదే సభలో ఎస్.సి.లు మాకు వ్యతిరేకంగా ఉన్నారు కాబట్టి మీరైన ఇతర కులాల వారు భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నను ముఖ్య మంత్రిని చేయాలని సజ్జల రామకష్ణారెడ్డి చెప్పడం అప్రజాస్వామికం అన్నారు. ఇప్ప టికే ఎస్.సి., ఎస్.టి. లలో రిజర్వేషన్లలో దొంగ సర్టిఫికెట్ల బెడద రైల్వే ఉద్యోగుల్లో 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తుల్లో 35 శాంత ఉద్యోగాలు చేస్తూ ఆలెక్కన దళిత గిరిజనులకు రిజర్వేషన్లు చెందకుండా పోతున్నాయని తెలిపారు. సజ్జల రామకష్ణారెడ్డి స్టేట్మెంటు తీసుకుని తహాశీల్దార్ కార్యాలయలాల్లో సర్టిఫికెట్లు తీసుకుని ఉద్యోగాలు పొందుతున్నారు. ఒకసారి ఉద్యోగం పొందిన తరువాత ఎట్టి పరిస్థితుల్లో తీసి వేయకూడదని సుప్రీం కోర్టు ఆర్డర్‌ను అడ్డం పెట్టుకుని ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగాలు పొందుతు న్నారు. ఏ కులాన్ని చేర్చినా దళితులు ఉద్యమించక తప్పదని హెచ్చరిసు_్తన్నామని తెలిపారు. కార్యక్రమ ంలో దళిత సీనియర్ నాయకులు ఏల్లు సాల్మాన్‌రాజ్, బాపట్ల సత్యవతి, వెంకయ్య, సందీప్, వికాస్, దళితలు పాల్గొన్నారు.